## క్లుప్తంగా

### 1500 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం

వంగర: మండల పరిధి రాజులగుమ్మడ సమీపంలో సారా తయారీ శిబిరాలపై వంగర పోలీసులు శనివారం దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సమీపంలో ఓ శిబిరం వద్ద సారా తయారీకి సిద్ధం చేసిన 1500 లీటర్ల పులిసిన బెల్లం ఊటను గుర్తించి తమ సిబ్బంది ధ్వంసం చేసినట్లు ఎస్సై షేక్ శంకర్ తెలిపారు. ఎవరైనా సారా తయారు చేస్తే చర్యలు తప్ప వని ఎస్సై హెచ్చరించారు.

### పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా విత్తన బంతుల తయారీ



విత్తన బంతులు తయారు చేస్తున్న విద్యార్థులతో వాసవీక్లబ్ వనితాశక్తి సభ్యులు

రాజాం: పర్యావరణ పరిరక్షణ నినాదాంతో రాజాం వాసవీ క్లబ్ వనితాశక్తి ఆధ్వర్యంలో విత్తన బంతుల (సీడ్ బాల్స్) తయారీని ప్రారంభించారు. మండలంలో బొద్దాం ఎం పీపీ స్కూల్ విద్యార్థులతో కలిసి శనివారం విత్తన బంతులు తయారు చేశారు. ఈ సం దర్భంగా వనితాశక్తి ప్రెసిడెంట్ పొట్టా శ్రీదేవి మాట్లాడుతూ.. వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ డైమండ్ స్టార్ రవిచంద్రన్, పొటా సుదర్శన్ పిలుపుమేరకు విత్తన బంతులు తయారు చేస్తున్నామన్నారు. కోటి సీడ్ బాల్స్ తయారు చేసి వరల్డ్ రికార్డు సాధించాలనే లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ఇందులో పలు పాఠశాలల విద్యార్థులను భాగస్వాము లను చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో బొద్దాం సర్పంచ్ నక్క తవిటమ్మ, వాసవీక్లబ్ గవర్నర్ సాంబమూర్తి, సీడ్ సంస్థ ప్రతినిధి వేణుగోపాల్, పాఠశాల హెచ్ఎం హైమావతి, క్లబ్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలి

రాజాం సిటీ: గ్రామాల్లో అభివృద్ధి పనుల గుర్తింపునకు చక్కని ప్రణాళికలు రూపొందిం చాలని ఏపీడీ ఎం.శ్రీనివాసరావు సూచించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో శని వారం రాజాం, రేగిడి, వంగర, సంతకవిటి, మెరకముడిదాం, బాడంగి, తెర్లాం మండలాల ఏపీఓలు, ఈసీలు, టీఏలు, సీఓలు, ఎఫ్ఏలతో సమావేశం నిర్వహించారు. 2025–26 ఏడాదికి సంబంధించి వచ్చే నెల 2 నుంచి చేపట్టనున్న పనుల గుర్తింపు ప్రణాళికను వివరించారు. నాణ్యమైన ప్రణాళిక రూపొందించాలన్నారు. ఇందులో ప్రజలను భాగస్వామ్యం చేయాలని, వ్యవసాయ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వి.శ్రీనివాసరావు, ఏపీఓ కె.సాయిరాం, తదిత రులు పాల్గొన్నారు.

### అందరి సహకారంతో రోడ్డు విస్తరణ పనులు



మాట్లాడుతున్న కమిషనర్ రామప్పలనాయుడు

రాజాం సిటీ: అందరి సహకారంతో రోడ్డు విస్త రణ పనులు చేపట్టనున్నట్లు కమిషనర్ జె.రామప్పలనాయుడు అన్నారు. పాలకొండ, చీపురుపల్లి రోడ్డు విస్తరణలో భాగంగా రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఇళ్ల యజమానులు, వ్యాపా రులతో స్థానిక సూర్యదుర్గ కల్యాణ మండపం లో శనివారం సమావేశం నిర్వహించారు. రోడ్డు విస్తరణలో నష్టపోయిన ఆస్తులకు సం బంధించి టీడీఆర్ బాండ్లు అందజేస్తామ న్నారు. ఇప్పటికే జిరాయితీ స్థలాలు గుర్తించా మని, వారంతా ఆధార్ కార్డులతో పాటు సం బంధిత ధ్రువపత్రాలు అందిస్తే వారికి టీడీఆర్ బాండ్లు ఇస్తామన్నారు. ఇప్పటికే ప్రజలు పడు తున్న అవస్థలను దృష్టిలో ఉంచుకుని పనులు వేగవంతానికి అందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ సీహెచ్ ప్రసాద్, సర్వేయర్ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

### మా పిల్లలకు టీసీలు ఇవ్వండి

బొబ్బిలి: పట్టణంలోని సీబీఎం స్కూల్లో చదువుతున్న విద్యార్థినులు, వారి తల్లిదం డ్రులు శనివారం పాఠశాల హెచ్ఎం సునేత్రిని కలిసి టీసీలు ఇవ్వాలని కోరారు. ఉపాధ్యా యులు తక్కువగా ఉన్నారని, పాఠశాలలో సరైన వసతులు లేకపోవడంతో పిల్లలు ఇబ్బం దులు పడుతున్నారని, టీసీలు ఇస్తే తమ పిల్లలను వేరే పాఠశాలలో చేర్పించుకుం టామని తల్లిదండ్రులు కోరారు. సోమవారం నాటికి టీసీలు అందజేస్తామని హెచ్ఎం వారితో చెప్పారు.

### పిల్లల ఎత్తు, బరువు పక్కాగా నమోదుచేయాలి

బాడంగి: అంగన్వాడీ కేంద్రాలలో చేరిన చిన్నా రుల ఎత్తు, బరువులను పక్కాగా నమోదు చేయాలని పీఓ కె.రాజ్యలక్ష్మి సూచించారు. మండలంలోని రామచంద్రాపురం అంగన్వా డీ–2లో శనివారం సెక్టార్ సమావేశం నిర్వహిం చారు. పీఓ మాట్లాడుతూ శ్యామ్, మ్యామ్ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. లబ్ధిదా రులకు టీహెచ్ఆర్ స్టాక్ పక్కాగా అందివ్వాల న్నారు. మెనూ ప్రకారం వంట చేయాలని, కేం ద్రం పరిసరాలను శుభ్రంగా ఉంచాలని సూచించారు. పుస్తకంలోని నిల్వలకు, వాస్తవం గా ఉన్న సరుకులకు తేడా రాకూడదన్నారు. బాలసంజీవిని, పోషణ్ ట్రాకర్ యాప్లలో శతశాతం నమోదులు పూర్తిచేయాలన్నారు. ప్రతిరోజు ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు సిబ్బంది కేంద్రాలలోనే ఉం డాలన్నారు.

# చంద్రబాబుకు మంచి బుద్ధిని ప్రసాదించు స్వామీ..



తెర్లాం: తెర్లాం వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న వైఎస్సార్సీపీ మండల అధ్యక్షుడు సత్యంనాయుడు, పార్టీ నాయకులు, కార్యకర్తలు



బొబ్బిలి: చంద్రబాబుకు మంచి బుద్ధి ప్రసాదించాలని దేవదేవున్ని ప్రార్థిస్తున్న మాజీ ఎమ్మెల్యే శంబంగి, తదితరులు



తెర్లాం: బూరిపేటలోని రామాలయంలో పూజలు చేస్తున్న సర్పంచ్ మధుసూదనరావు, వైఎస్సార్ సీపీ నాయకులు



రాజాం: అంతకాపల్లి బాలజీ టెంపుల్ వద్ద నినాదాలు చేస్తున్న ఎమ్మెల్సీ విక్రాంత్, పార్టీ రాజాం ఇన్చార్జ్ డాక్టర్ రాజేష్, తదితరులు



వంగర: రుషింగిలో పూజలు చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకుడు



మెంటాడ: వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న వైఎస్సార్సీపీ నాయకులు

కలియుగ దైవం వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రతిష్టను, తిరుపతి లడ్డూ పవిత్రతను తన అసత్య ప్రచారాలతో భ్రష్టుపట్టించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు మంచి బుద్ధి ప్రసాదించాలని ప్రార్థిస్తూ ఆల యాల్లో వైఎస్సార్సీపీ శ్రేణులు శనివారం పాపప్రక్షాళన పూజలు నిర్వహించాయి. బొబ్బిలి పట్టణంలోని వెలమవారి వీధిలో ఉన్న భూనీలా సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు ప్రత్యేక పూజలు చేశారు. కూటమి ప్రభుత్వం వంద రోజుల పాలనలో ప్రజలకు చేసిందేమీ లేదని, హామీల అమలుపై ప్రజలు ప్రశ్నించకుండా ఉండేందుకే తిరుపతి లడ్డూపై అసత్యాలు ప్రచారం చేస్తూ డ్రామాలు ఆడుతున్నారని ఆయన దుయ్యబట్టారు. శ్రీనివాసుని లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగించారనే అసత్య ఆరోపణల వెనుకున్న దురుద్దేశాన్ని పటాపంచలు చేయాలని, చంద్రబాబు చేసిన పాపాలను ప్రక్షాళన చేసి ఆయనకు మంచి బుద్ధి ప్రసాదించాలని ఆ దేవదేవున్ని వేడుకుంటూ 108 టెంకాయలను కొట్టి పూజలు చేశారు. ఈ సందర్భంగా గోవింద నామ స్మరణతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. అలాగే రాజాం మండలం అంతకాపల్లిలో టీటీడీకి చెం దిన బాలాజీ ఆలయంలో ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, వైఎస్సార్సీపీ రాజాం నియోజకవర్గ ఇన్ చార్జ్ డాక్టర్ తలే రాజేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పూజలు చేశారు. దేవునితో ఆటలు ఆడుతున్న చంద్రబాబుతో పాటు ఆయనకు వత్తాసు పలుకుతున్న కూటమి నేతల పాపాలు క్షమించాలంటూ వేం కటేశ్వరస్వామికి పూజలు నిర్వహించారు.

– సాక్షి బొబ్బిలి, రాజాం

# మృతుల కుటుంబాలకు పరామర్శ

రామభద్రపురం: మండలంలోని బూసాయవల సలో వైఎస్సార్సీపీ నాయకుడు ఉమ్మిరెడ్డి గోవింద రావు కుటుంబంలో నెల రోజులు వ్యవధిలో ముగ్గురు మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనా యుడు, ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు శనివారం బూసాయవలస వెళ్లి గోవిందరావుతో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని, పార్టీ తరఫున తామంతా అండగా ఉం టామని భరోసా ఇచ్చారు. పరామర్శించిన వారిలో పార్టీ మండల అధ్యక్షుడు అప్పికొండ లక్ష్మునా యుడు, జేసీఎస్ మండల కన్వీనర్ చింతల సిం హాచలంనాయుడు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ కిర్ల చం ద్రశేఖర్, పలువురు వైఎస్సార్సీపీ నాయకులు ఉన్నారు.

**అంట్లవారంలో..**

తెర్లాం: మండలంలోని అంట్లవార గ్రామంలో ఇటీవల విద్యుద్ఘాతంతో మృతి చెందిన కోట రామా రావు కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే శంబంగి వెం కట చినఅప్పలనాయుడు శనివారం పరామర్శిం చారు. మృతుని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఓదార్చారు. కుటుంబానికి తాము అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. పరామర్శిం చిన వారిలో వైఎస్సార్సీపీ మండల అధ్యక్షుడు, కుసుమూరు సర్పంచ్ తెంటు సత్యంనాయుడు, వైస్ ఎంపీపీ చేపేన సత్యనారాయణ, లింగాపురం సర్పంచ్ బూరాడ తవిటినాయుడు, పణుకువలస సర్పంచ్ చందక సత్యనారాయణ, స్థానిక వైఎస్సా ర్సీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



తెర్లాం: కోట రామారావు కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు

## పాఠశాలల తనిఖీ

తెర్లాం: మండలంలోని కూనాయవలస ప్రాథమికో న్నత పాఠశాలను ఎంఈఓ త్రినాథరావు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల రికార్డులు, విద్యార్థుల హాజరు, వారి అభ్యసనా సామర్థ్యాలను పరిశీలన చేశారు. ఉపాధ్యాయుల లెస్సన్ ప్లానింగ్, డైరీలు తనిఖీ చేశారు. పాఠశాలలో తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు, మధ్యాహ్న భోజన పథకం వంటలను పరిశీలించారు. విద్యార్థులకు మరింత మెరుగైన బోధన అందించాలని ఉపాధ్యా యులకు సూచించారు.

● రేగిడి: మండలంలో లింగాలవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతో పాటు చినలింగాలవలస ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఎంఈఓలు ఎంవీ ప్రసాదరావు, బి.ఎరకయ్య శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల రికార్డులను పరిశీలిం చారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరుపై హెచ్ఎం వద్ద ఆరాతీశారు. మధ్యాహ్న భోజనాలను పరిశీలించి విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లా డారు. వారంలో ఒక రోజు విద్యార్థి తల్లిదండ్రులు పాఠశాలలో భోజనం చేయాలని కోరారు. పాఠశాల హెచ్ఎం దాసరి కృష్ణారావు, సీఆర్ఎంటీ కె.మోహ నరావు తదితరులు పాల్గొన్నారు.



రేగిడి: రికార్డులు తనిఖీ చేస్తున్న ఎంఈఓలు

## స్వచ్ఛతా సేవలో..

బొబ్బిలి: ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎస్బీఐ రీజనల్ మేనేజర్ భూషణ్ సాహూ అన్నారు. పట్టణంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ పరిసరాల్లో శనివారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డుపై ఉన్న చెత్తా చెదారాన్ని చీపుర్లతో ఊడ్చి ఏరివేశారు. అంతకుముందు ర్యాలీ నిర్వహించి ప్రజలను చైతన్యం చేసే ప్రయత్నం చేశారు.



స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో పాల్గొన్న ఉద్యోగులు

## సాదాసీదాగా మండల సమావేశం



హౌసింగ్ ఏఈ కనకయ్యను నిలదీస్తున్న కొండగూడెం సర్పంచ్ వెంకటప్పలనాయుడు

సంతకవిటి: మండలం పరిషత్ కార్యాలయం లో శనివారం మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది. గ్రామీణ గృహ నిర్మా ణాలపై జరిగిన సమీక్షలో కొండగూడేం సర్పం చ్ కెంబూరు వెంకటప్పలనాయుడు, అప్పలా గ్రహారం సర్పంచ్ దవళ నర్సింహమూర్తి తమ గ్రామాల్లో ఎన్టీఆర్ భరోసా కింద నమోదైన ఇళ్లను తమకు తెలియకుండా ఒకటి, రెండు చొప్పున ఇంజినీరింగ్ అసిస్టెంట్తో కాకుండా వర్క్ ఇన్స్పెక్టర్తో సర్వే చేయడంపై హౌసింగ్ ఏఈ కనకయ్యను నిలదీశారు. దీంతో జెడ్పీ వైస్ చైర్మన్ సిరిపురపు జగన్మోహనరావు కలు గజేసుకుని మిగిలిన లబ్ధిదారుల సర్వేను ఎప్పుడు పూర్తి చేస్తారో సభకు తెలపాలని, గ్రామాల్లో ఏ కార్యక్రమం చేపట్టినా సర్పంచ్ లకు అధికారులు సమాచారం అందించాలని అన్నారు. కొండగూడేం, అప్పలాగ్రహారం గ్రామాల్లో సోమవారం నాటికి సర్వే పూర్తి చేస్తామని ఏఈ సమాధానమిచ్చారు. అనం తరం వ్యవసాయ శాఖపై జరిగిన సమీక్షలో ఏఓ పైల నవీన్ మాట్లాడుతూ.. ఈ క్రాప్ను ఈ నెల 30లోగా నమోదు చేసుకోవాలని తెలి పారు. సాయన్న ఛానల్ ముంపులో పంట నష్టాన్ని పూర్తిస్థాయిలో అంచనా వేస్తామ న్నారు. సమావేశంలో వివిధ శాఖల అధికా రులు, ఎంపీటీసీలు, సర్పంచ్లు పాల్గొన్నారు.

### స్కూల్ అసిస్టెంట్ను నియమించాలి

తెర్లాం: విజయరాంపురం ప్రాథమికోన్నత పాఠ శాలలో స్కూల్ అసిస్టెంట్లను నియమిం చాలని కోరుతూ స్థానిక సర్పంచ్ బి.మధుసూ దనరావు ఎంఈఓ జె.త్రినాథరావుకు శనివారం వినతిపత్రం అందజేశారు. పాఠశాలలో 1–8 తరగతులు ఉన్నాయని, గతంలో ఉన్న సబ్జెక్టు టీచర్ స్థానంలో ఎంటీఎస్లను నియమించార ని, అలా కాకుండా సబ్జెక్టు బోధకులను నియ మించాలని కోరారు. పూర్తిస్థాయిలో ఉపాధ్యా యులు లేకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రు లు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలో చేర్పిం చేందుకు సుముఖత వ్యక్తం చేస్తున్నారన్నారు.

# మార్చిలోగా ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేయాలి



తెర్లాం: తెర్లాంలో హౌసింగ్ లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎంపీడీఓ శంబంగి రామకృష్ణ



రాజాం: బొద్దాంలో అవగాహన కల్పిస్తున్న హౌసింగ్ డీఈఈ రత్నాకర్, ఎంపీడీఓ శ్రీనివాసరావు



బొబ్బిలి రూరల్: లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తున్న ఎంపీడీఓ పి.రవికుమార్



బాడంగి: హౌసింగ్ కాలనీలో లబ్ధిదారులతో మాట్లాడుతున్న తహసీల్దార్ సుధాకర్, ప్రజాప్రతినిధులు

జగనన్న ఇళ్ల లేఅవుట్లలో గృహాలు మంజూరైన లబ్ధిదారులంతా త్వరితగతిన నిర్మాణాలు పూర్తిచే యాలని అధికారులు సూచించారు. బొబ్బిలి, రాజాం నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో జగ నన్న ఇళ్ల లేవుట్లలో శనివారం 'మన ఇల్లు– మన గౌరవం' కార్యక్రమాన్ని నిర్వహించారు. నిర్మా ణాలు పూర్తిచేసిన లబ్ధిదారులకు వెంటనే బిల్లులు చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. 2025 మార్చి నెలాఖరులోగా ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేయకపోతే ఇళ్లు రద్దు చేయడం జరుగుతుం దని స్పష్టం చేశారు.

– సాక్షి బొబ్బిలి/రాజాం

# విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి: డీఎస్పీ



విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న డీఎస్పీ రాఘవులు

రాజాం సిటీ: విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్య సించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని చీపురుప ల్లి డీఎస్పీ ఎస్.రాఘవులు అన్నారు. స్థానిక ఎస్ఎ స్ఎన్ డిగ్రీ కళాశాలలో శనివారం 'సంకల్పం' కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్థా లపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. యువత మత్తు పదార్థాలైన గంజాయి, మద్యం, డ్రగ్స్ జోలికి పోకుండా భవిష్య త్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని, తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చేందుకు కృషిచేయాలని సూచిం చారు. కళాశాలలో విద్యార్థులను భాగస్వామ్యం చేస్తూ యాంటీ డ్రగ్ కమిటీ, డ్రాప్ బాక్స్ ఏర్పాటు చేయాలని యాజమాన్యానికి సూచించారు. కార్యక్ర మంలో రూరల్ సీఐ హెచ్.ఉపేంద్ర, సంతకవిటి ఎస్సై ఆర్.గోపాలరావు, ఎస్ఎస్ఎన్ కరస్పాండెం ట్ సాకేటి జగన్, తదితరులు పాల్గొన్నారు.

**శాంతిభద్రతలపై దృష్టిసారించాలి**

రాజాం సిటీ: పట్టణంతో పాటు మండలాల్లో శాంతి భద్రతలపై దృష్టి సారించాలని చీపురుపల్లి డీఎస్పీ ఎస్.రాఘవులు అన్నారు. రాజాం టౌన్ సర్కిల్ కార్యాలయాన్ని శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్లోని రికార్డులు పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణతో పాటు నేరాల నియంత్ర ణపై నిఘా ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమం లో టౌన్, రూరల్ సీఐలు కె.అశోక్కుమార్, హెచ్.ఉ పేంద్ర ఉన్నారు.

# సమతుల ఆహారంతో సంపూర్ణ ఆరోగ్యం



బొబ్బిలి రూరల్: పోషకాహార ప్రతిజ్ఞ చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు, చిన్నారులు

బొబ్బిలి రూరల్: మండలంలోని పారాది ప్రాథమిక పాఠశాల ఆవరణంలో ఐసీడీఎస్ ఆధ్వ ర్యంలో పోషకాహార మాసోత్సవాలు శనివారం నిర్వహించారు. చిన్నారులకు రంగవల్లులు, మెహం దీ, డాన్స్ పోటీలు నిర్వహించారు. పోషకాహారం ఆవశ్యకతను గర్భిణులు, బాలింతలు, కిశోరబాలిక లకు వివరించారు. అనంతరం వారితో సీడీపీఓ విజయలక్ష్మి పోషకాహార ప్రతిజ్ఞ చేయించారు.



రేగిడి: లక్ష్మీపురంలో పౌష్టికాహార మాసోత్సవాలు

● రేగిడి: పౌష్టికాహారంపై ప్రతీ గ్రామంలో అవగా హన కల్పించాలని సంకిలి సెక్టార్ సూపర్వైజర్ బం గారమ్మ అంగన్వాడీ కార్యకర్తలకు సూచించారు. లక్ష్మీపురం అంగన్వాడీ కేంద్రంలో శనివారం పౌష్టి కాహార మాసోత్సవాలు నిర్వహించారు. ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని లబ్ధి దారులు సక్రమం గా వినియోగించుకోవాలని సూచించారు.

● బొబ్బిలి: పట్టణంలోని ఇందిరమ్మ కాలనీ, ఆకుల రెల్లివీధి తదితర ప్రాంతాల్లో శనివారం పోషాకాహార మాసోత్సవాలు నిర్వహించారు. ఏఏ పదార్థాల్లో పోషకాలు ఎంత స్థాయిలో ఉంటాయనే విషయాలను ఐసీడీఎస్ సిబ్బంది తల్లులు, గర్భిణు లకు వివరించారు.

# భగత్సింగ్ ఆశయాలే యువతకు ఆదర్శం



బొబ్బిలి రూరల్: భగత్సింగ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న హెచ్ఎం, విద్యార్థులు

తెర్లాం: మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయం లో లైబ్రేరియన్ సీహెచ్ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో భగత్సింగ్ జయంతి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా భగత్సింగ్ చిత్రపటా నికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనం తరం లైబ్రేరియన్ మాట్లాడుతూ భగత్సింగ్ వ్యక్తి త్వం, పట్టుదల, కార్యదీక్షతను నేటి యువత పెం పొందించుకోవాలని, ఆయన ఆశయ సాధనకు కృ షి చేయాలని సూచించారు. అలాగే స్థానిక అంగన్ వాడీ కేంద్రం–5లో కార్యకర్త వై.శ్రీదేవి ఆధ్వర్యంలో భగత్సింగ్ జయంతి వేడుకలు నిర్వహించారు.

**బొబ్బిలిలో..**

బొబ్బిలి రూరల్: మండలంలోని అలజంగి గ్రామం లో ఉన్న ఎంపీపీ, సీబీఎం ఎయిడెడ్ పాఠశాలల్లో స్వాతంత్ర్య సమరయోధుడు భగత్ సింగ్ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. భగత్ సింగ్ చిత్రపటానికి హెచ్ఎంలు వై.మోజేష్, క్రిష్ణదాస్, ఉపాధ్యాయులు, సిబ్బంది పూలమాల వేసి నివాళులర్పించారు.

**భవిష్యత్ తరాలకు మార్గదర్శి జాషువా**

రాజాం సిటీ: తన కలంతో గలం విప్పి భవిష్యత్ తరాలకు మార్గదర్శిగా నిలిచిన వ్యక్తి గుర్రం జాషు వా అని బీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జి బొత్స బుద్ధు డు అన్నారు. జాషువా జయంతి సందర్భంగా స్థానిక బీఎస్పీ కార్యాలయంలో శనివారం ఆయన చిత్రప టానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కుల వివక్షకు వ్యతిరేకంగా తన కవిత్వంతో సమాజంలో చైతన్యం తీసుకొచ్చిన మహాకవి జాషువ అని కొని యాడారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా అం తరాలులేని సమాజం స్థాపనలో ప్రతి ఒక్కరూ భాగ స్వాములు కావాలని పిలుపునిచ్చారు. బీఎస్పీ మహిళా విభాగం కార్యకర్తలు పాల్గొన్నారు.



రాజాం సిటీ: జాషువా చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న బీఎస్పీ నేతలు

## సంక్షిప్తంగా..

### క్లాప్ మిత్రలకు సత్కారం



క్లాప్ మిత్రలను సత్కరిస్తున్న దృశ్యం

రేగిడి: మండలంలో పనసలవలస గ్రామానికి చెం దిన క్లాప్ మిత్రలు సూర్యారావు, పెంటయ్యలను స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ పద్మ, సర్పంచ్ గేదెల గోవిందరావు శనివారం ఘనంగా సత్కరిం చారు. ప్రతీ రోజు చెత్త సేకరణలో ఎంతో అంకి తభావంతో పనిచేస్తున్న వారిని అభినందించారు.

**కాలినడకన దుర్గమ్మ దర్శనానికి..**

రేగిడి: మండలంలో లక్ష్మీపురం గ్రామానికి చెందిన భవానీ భక్తులు కాలినడకన విజయవాడ కనకదుర్గ మ్మను దర్శించుకునేందుకు శనివారం బయలుదేరి వెళ్లారు. మూడేళ్లుగా అమ్మవారి దర్శనానికి కాలినడ కన వెళ్తున్నట్లు వారు తెలిపారు. భవానీ భక్తులు టి.మల్లేషు, వై.గణేష్, టి.చంద్రరావు, పి.నారా యణరావు, వై.శ్రీను తదితరులు పాదయాత్రలో పాల్గొన్నారు.

**నవరాత్రి ఉత్సవాలకు ముహూర్తపురాట**

రాజాం సిటీ: మండలంలోని కంచరాం గ్రామంలో ఎస్సీ కాలనీలో దేవీ నవరాత్రి ఉత్సవాల నిర్వ హణకు శనివారం ముహూర్తపు రాట వేశారు. ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 3న అమ్మవారిని ఊరే గింపుగా కాలనీకి తీసుకువచ్చి ప్రతిష్ఠించనున్నట్లు కాలనీవాసులు తెలిపారు. తొమ్మిది రోజుల పాటు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయనున్నారు.

**విద్యార్థులకు స్వర్ణాంధ్ర పోటీలు**

రేగిడి: మండలంలో ఉంగరాడమెట్ట వద్ద గురుకుల పాఠశాలలో మండల స్థాయి స్వర్ణాంధ్ర పోటీలు శనివారం నిర్వహించారు. ఎంఈఓ ఎంవీ ప్రసాద రావు ఆధ్వర్యంలో ఈ పోటీలు జరిగాయి. విద్యా రంగంలో తీసుకోవాల్సిన సంస్కరణలపై వ్యక్తృత్వ పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఎంఈఓ–2 బి.ఎరకయ్య, గురుకుల పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

**నేడు ఉచిత వైద్యశిబిరం**

రాజాం: పట్టణంలోని బాబానగర్లో ఉన్న శ్రీగా యత్రీ జూనియర్ కళాశాల వద్ద ఆదివారం ఉదయం ఉచిత వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు రాజాం తూర్పుకాపు సంక్షేమ సంఘం శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. వరల్డ్ హార్ట్ డే సందర్భం గా శ్రీకాకుళం మెడికవర్ ఆస్పత్రి సహకారంతో ఈ వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొంది. పరి సర ప్రాంతాలకు చెందిన ప్రజలు వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

**అక్రమ మద్యంతో వ్యక్తి అరెస్టు**

వంగర: మండలంలోని రుషింగిలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఓ వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్సై షేక్ శంకర్ శనివారం తెలిపారు. ముందస్తు సమాచారంతో గ్రామంలో బెల్టుషాపులపై దాడులు నిర్వహించగా.. గ్రామానికి చెందిన ఓ వ్యక్తి వద్ద 15 బాటిళ్లను గుర్తించినట్లు చెప్పారు. వాటిని స్వాధీనం చేసుకుని ఆ వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

**ఘనంగా కాశీవిశ్వేశ్వరుని తిరువీధి**



కాశీవిశ్వేశ్వరుని తిరువీధిలో పాల్గొన్న భక్తులు

రాజాం: మండలంలో అంతకాపల్లి, మొగిలివలస గ్రామాల్లో కాశీవిశేశ్వరగణపతి స్వాముల తిరువీధి శనివారం వైభవంగా జరిగింది. కోలాటం, సాం స్కృతిక కార్యక్రమాలు మధ్య అంగరంగ వైభవంగా తిరువీధి నిర్వహించారు. వేడుకలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

**ఉచిత ఇసుక విధానం అమలు చేయాలి**

వంగర: ప్రభుత్వం ఉచిత ఇసుక విధానం అమలు చేయాలని మండల భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు పి.తిరుపతిరావు డిమాండ్ చేశారు. వం గర, ఎం.సీతారాంపురం, మగ్గూరు, సంగాం, నీల య్యవలస గ్రామాల్లో శనివారం పర్యటించి భవన నిర్మాణ కార్మికులతో మాట్లాడారు. అక్టోబర్ 1న సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నాను విజ యవంతం చేయాలని కోరారు. పెండింగ్లో ఉన్న క్లెయిమ్లు, రిజిస్ట్రేషన్లు పూర్తి చేసి కార్మికులకు గుర్తింపు కార్డులు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్య దర్శి ఐలాడ జగన్మోహన్, ఆదినారాయణ, గౌరునా యుడు పాల్గొన్నారు.

**ముగిసిన హిందీ పక్షోత్సవాలు**

రాజాం: ఈనెల 14న ప్రారంభమైన హిందీ భాషా పక్షోత్సవాలు శనివారంతో ముగిశాయి. 15 రోజు లుగా మండలంలో పలు ప్రభుత్వ పాఠశాలలో హిందీ పక్షోత్సవాలను నిర్వహించారు. ముగింపు కార్యక్రమాన్ని గురువాంలో కేజీబీవీలో నిర్వహిం చారు. ఈ సందర్భంగా హిందీ పక్షోత్సవాల కన్వీ నర్ కె.మధుసూదనరావు మాట్లాడుతూ.. ప్రాథ మిక స్థాయిలో హిందీ భాషను నేర్చుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు, పదిలో హిందీలో మంచి మార్కులు తెచ్చుకోవడం వల్ల కలిగే ప్రయోజనా లను వివరించారు. హిందీని నేర్చుకోవడం ద్వారా దేశంలో ఎక్కడైనా ఉపాధి అవకాశాలను అందిపు చ్చుకోవచ్చన్నారు. కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సి పాల్ పి.సావిత్రి, రాజాం, రేగిడి, వంగర, సంతక విటి మండలాలకు చెందిన హిందీ భాషోపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**సీజీఆర్ఎఫ్ సాంకేతిక సభ్యునిగా మసిలామణి**



సీజీఆర్ఎఫ్ సభ్యునిగా బాధ్యతలు స్వీకరిస్తున్న మసిలామణి

బొబ్బిలి: ఈపీడీసీఎల్లో సీఈగా పనిచేస్తున్న బొ బ్బిలికి చెందిన ఎస్.మసిలామణి విద్యుత్ విని యోగదారుల ఫోరం (సీజీఆర్ఎఫ్) సాంకేతిక సభ్యునిగా ఎన్నికయ్యారు. శనివారం ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారినికి కృషి చేస్తానన్నారు. విద్యుత్ ఇంజి నీర్స్ అసోసియేషన్, సాంకేతిక నిపుణుల కమిటీ ప్రతినిధులు, నాన్ టెక్నికల్ ఉద్యోగులు ఆయనకు అభినందనలు తెలియజేశారు.